నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 14 ఏప్రిల్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

## మే 13..వైసీపీకి చివరి డేట్...



- రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం
- ప్రభుత్వం మారినా...ప్రజలు ఇబ్బంది పడకూడదు
- నేను మంత్రి సమయంలోనే నెల్లూరుని ఎంతో డెవలప్ చేశా
- ప్రజాసేవ చేస్తేనే ప్రజాపరిపాలన అంటారు
- వైసీపీ ప్రభుత్వానికి ఆ ఆలోచనే లేదు
- 4వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)మే 13వతేదే వైసీపీకి చివరి డేట్ అని రాష్ట్రం నుంచి ఈ ప్రభుత్వానికి తరిమికొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఎద్దేవా చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నెల్లూరు నగరం 4వ డివిజన్ మైపాడు గేట్ సెంటర్, ఆంజనేయస్వామి గుడి తదితర ప్రాంతాల్లో నగర అధ్యక్షుడు మామిడాల మధుతో కలిసి పర్యటించారు. ముందుగా నారాయణకి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయనపై అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ మహిళలు హారతలు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఇంటింటికెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేస్తూ

మిగతా8లో

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

నెల్లూరు, (మేజర్ న్యూస్)2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ కార్యకలాపాలను కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు విచ్చేసిన కలెక్టర్ వివిధ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా, సి విజిల్ ఫిర్యాదులు, చెక్‌పోస్టుల

మిగతా2లో



## ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైయస్సార్సీపి

మాజీ ఎంపీ మేకపాటి
ప్రజల ఆశీర్వాదంతో జగనే మళ్లీ సీయం
ఖాదర్ పూర్ లో రచ్చబండ కార్యక్రమం

మర్రిపాడు మేజర్ న్యూస్:2019 ఎన్నికల ముందు వైఎస్సార్సీపీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని అమలు చేసిందని, ప్రజల అభీష్టం మేరకు ప్రతి సంక్షేమ పథకాన్ని అందచేశామని, ప్రజా

మిగతా2లో



## గ్రామాభివృద్ధి శూన్యం.....

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- కోవూరు నియోజకవర్గంలో గ్రామాలు అభివృద్ధి శూన్యమని కోవు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపిని గెలిపించాలని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని అడుగుతూ ప్రజల అభివాదం చేస్తూ ఆ ప్రాంతంలో ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలకు పరిష్కార మార్గం తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి పలువురు ప్రజలు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎంత అభివృద్ధి ఏ ప్రభుత్వం చేసిందన్న విషయాన్ని ఒక్కసారి ఆలోచించి రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే మన అభివృద్ధిలో ముందు ఉండడంతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలు



అందుకోవచ్చని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోని గ్రామ అభివృద్ధి జరుగుతుందని అందుకే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య ఉందని పరిష్కారం చూపుతానని ఆమె

మిగతా8లో

## టీడీపీ మీద కోపాన్ని...నిరుపేదల మీద చూపించవద్దు

- నిరుపేదల కోసం 43వేల ఇళ్లు నిర్మించాం
- గత ఐదేళ్లుగా పేదలకి ఇవ్వకుండా మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం
- పేదవాడు కడుపునిండా అన్నం తినే అన్న క్యాంటీన్లు మూసేయడం దారుణం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులను పక్కన పెట్టేశాయ్
- జగన్మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమ అంటే పట్టదు
- నేను అధికారంలోకి రాగానే ప్రతీ పేదవాడికి ఇల్లు ఇస్తా..పెండింగ్ వర్క్ లన్నీ కంప్లీట్ చేస్తా
- నారాయణకి ఘన స్వాగతం పలికిన స్థానిక మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )తెలుగుదేశం పార్టీ మీద కోపం ఉండవచ్చు కానీ...పేద ప్రజల మీద కాదని...వైసీపీ నాయకులకి... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హితవు పలికారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఆయన 4,5వ డివిజన్ జాకీర్



హుస్సేన్ నగర్, రామాలయం వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా నారాయణకి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఇంటింటికెళ్లి 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి వివరించారు. సార్...దోమలు ఎక్కువగా ఉన్నాయ్... మీ హయాంలో మాకు ఇల్లు వచ్చింది...దానిని ఇప్పటి వరకు ఇవ్వలేదు...డ్రింకింగ్ వాటర్ ఇవ్వండి సార్...అంటూ ఇలా స్థానిక ప్రజలు పలు సమస్యలను నారాయణ దృష్టికి తీసుకువచ్చారు. మీ సమస్యలన్నింటిని నేను అధికారంలోకి రాగానే

మిగతా8లో

## గ్రామీణ ప్రాంతాల సమస్యలను పరిష్కరిస్తా



మోసపూరితమైన అబద్ధాలను నమ్మొద్దు
ఆలోచించి మంచి వారికి చోటు ఇవ్వండి
నా లక్ష్యం 1500 కోట్ల రూపాయల అభివృద్ధి ు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలలి
గొల్లకందుకూరు గ్రామంలో రోడ్ షో
- నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి

నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలంలోని ప్రతి



గ్రామీణ ప్రాంతంలోని ప్రతి సమస్యను నూటికి నూరుపాళ్ళు పరిష్కరిస్తానని నెల్లూరు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే ఐదు సంవత్సరాలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని 1500 కోట్ల రూపాయల నిధులతో అన్ని విధాల అభివృద్ధి చేసి నంబర్ వన్ నియోజకవర్గంగా

మిగతా8లో

## జనం గుండెల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు.: తూమాటి

జనం గుండెల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు.: తూమాటి
ఎవరూ చేయలేని అభివృద్ధి విక్రమ్ రెడ్డి చేశారు
ప్యాకేజీ కన్నా విక్రమ్ అన్న మిన్న.
కోటి తీర్థం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభం.

చేజర్ల, మేజర్ న్యూస్:ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గూడు కట్టుకుని ఉన్నారని అందువల్లనే రానున్న ఎన్నికల్లో 175 కి 175 స్థానాలు వైఎస్ఆర్సిపి గెలవబోతుందని చేజర్ల

మిగతా2లో



# నెల్లూరు నియోజకవర్గం

## ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించిన రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్ )**సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో తీసుకోవాల్సిన వివిధ ఏర్పాట్లను నెల్లూరు సిటీ నియోజకవర్గ 117 రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., పోలీసు ఉన్నతాధికారులతో కలిసి శనివారం పర్యవేక్షించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి అవసరమైన రక్షణా చర్యలు, బారికేడ్లు, పోలీసుల చెకింగ్ వ్యవస్థ, సిసి కెమెరాల ఏర్పాటు, పౌరులు సంచరించకూడని నిషేధిత ప్రాంతాల మార్కింగ్ తదితర ఏర్పాట్లను డి.ఎస్.పి శ్రీనివాసులు రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిటీ తహశీల్దార్, సర్వేయర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

## నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు ను గెలిపించుకుందాం

### - ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు: ఎగుడాల విజయ్ కుమార్



**నెల్లూరు ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కొప్పుల రాజు ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు వై విజయ్ కుమార్ నెల్లూరు జర్నలిస్ట్ భవన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దల నిర్ణయం మేరకు దేశంలో ఎక్కడ నుంచైనా పోటీ చేయగల సామర్థ్యం గల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ కలెక్టర్ కొప్పుల రాజును మన నెల్లూరు జిల్లాకు నాలుగు సంవత్సరాలు కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించిన ప్రాంతానికి ఎంపీ అభ్యర్థిగా నియమించడం హర్షనీయమన్నారు. దేశ భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రత్యేక హెూదా తెచ్చే, ఇచ్చే సామర్థ్యం ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు. నెల్లూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యే అభ్యర్థులను మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల రాజును గెలిపించాలని కోరారు. పై కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల గెలుపుకు కృషి

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ మండలంలోని మాదరాజు గూడూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిపాటి గోపాల్ రెడ్డి నెల్లూరు బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డి శనివారం రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిగారికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, మాదిరాజు గూడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, తాండ్రా సుధాకర్ తదితరులు ఉన్నారు.

## జనం గుండెల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు.: తూమాటి

మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ శనివారం కోటి తీర్థం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా ఎప్పటినుండో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీగా గా ఉన్న శ్రీ కామాక్షి సమేత కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలు ఆత్మకూరు ఎమ్మెల్యేగా విక్రమ్ అన్న చేసిన అభివృద్ధి వివరిస్తూ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం గ్రామంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గోతం వెంకటసుబ్బయ్య యాదవ్ స్వగృహంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. మీడియాను ఉద్దేశించి తూమాటి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటినుండి ప్రజల వద్దకే పాలన ఎన్నడూ చూడలేదని గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు నేరుగా అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని తెలిపారు. ఏళ్ల తరబడి రెవెన్యూ లో చుక్కల భూముల సమస్య రైతులను పట్టిపీడిస్తున్న క్రమంలో మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవ తీసుకుని ప్రతి మండలానికి ఒక ప్రతినిధిని ఏర్పాటు చేసి ఆ మండలంలో చుక్కల భూముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కార మార్గం చూపి ఆ రైతుల కళ్ళల్లో ఆనందాన్ని విక్రమ్ రెడ్డి చూశారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి పీర్ల పార్థసారథి, వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు బాల్రెడ్డి సుధాకర్ రెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పునూరు రామ్మోహర్ రెడ్డి, గోతం వెంకటసుబ్బయ్య యాదవ్, మండల నాయకులు నోటి సుందర్ రామిరెడ్డి, పూనూరు బాలగంగాధర్ రెడ్డి, ఉగ్గుముడి రఘురాం రెడ్డి, గోనుగుంట రాంబాబు, ఉడతా చిన్నరత్తయ్య, ఆవుల వెంకటేశ్వర్లు , అంద్ర వెంకటరెడ్డి, పల్లం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాకుమూరు వెంకటరెడ్డి, ఎడ్లపల్లి శ్రీనివాసులు నాయుడు, కృష్ణారెడ్డి, టి కె పాడు మహిళా నాయకురాలు కృష్ణవేణి , పుట్టుపల్లి శేఖర్, మహమ్మద్ రఫీ ,పటాన్ రసూల్, పెంచల రెడ్డి , పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

తనిఖీలు మొదల్కైన విభాగాల కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట నెల్లూరుసిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ వున్నారు.

**ఈవీఎం గోడౌన్ తనిఖీ**

నెల్లూరు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్‌ను కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. .

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైయస్సార్సీపి

ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం మండలంలోని ఖాదర్ పూర్ గ్రామంలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట తప్పిందని, ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు స్వీకరించిన ఆనంతరం నాలుగు విడతల్లో రుణమాఫీ చేసి వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని అన్నారు.

అలాగే మహిళలు ఆర్థికంగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల ద్వారా కోట్లాది రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని ఎదుర్కొనలేక చంద్రబాబు పవన్ కళ్యాణ్, బిజెపితో జతకట్టి మరోసారి మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలు ఎవరూ నమ్మవద్దని అన్నారు.

అర్హతే ప్రమాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేసి మేలు చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలన మధ్య తేడాలను ప్రజలకు వివరించారు. 2014 ఎన్నికల సమయంలో పొదుపు మహిళలకు, రైతులకు రుణామాఫీ చేస్తామని హామి వాటిని అమలు చేయలేదని, 2019లో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చారన్నారు. ఆదే విధంగా 2024లో మెనిఫెస్టో ప్రకటన అనంతరం వచ్చే మన ప్రభుత్వంలో ప్రతి హామిని పూర్తి చేస్తారన్నారు. మెట్ట నియోజకవర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాలు సస్యశ్యామలం అయ్యేందుకు ముఖ్యమంత్రి సోమశిల హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేశారని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు శాసనసభ్యునిగా మేకపాటి విక్రమ్ని అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.

## వాలంటీర్లచే బలవంతంగా రాజీనామాలు చేయించడానికి ప్రయత్నించవద్దు ఇది ఎన్నికల కమీషన్ నియమావళి ఉల్లంఘనే

**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి నాయకులు పీఎంఆర్ హైస్కూల్ నందు వాలంటీర్ల సమావేశం ఏర్పరిచి రాజీనామా చేసి తమతో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతి ఇంట్లో అనుభవిస్తున్న సంక్షేమ పథకాలను చూపిస్తూ ఎలక్షన్ కాన్వాస్ చేయాలని బలవంత పెడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుల్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అడ్డుకున్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యా నికి తూట్లు పొడుస్తూ ఎన్నికల కమిషన్ సూచనలని బేఖాతరు చేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు సిగ్గుపడాలి మరోసారి ఈ విధమైన సమావేశాలు ఏర్పరిస్తే పోలీసు వ్యవస్థతో వచ్చి వైఎస్సార్సీపి నాయకుల్ని నాయకులకి శిక్షలు అమలు అయ్యేవరకు కూడా జనసేన పోరాడుతుంది ఈ విధంగా వెట్టి చాకిరి చేయిస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ప్రజలకు ఉంది ఈ రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సిందిగా జనసేన పార్టీ తరఫున పిలుపునిస్తున్నాను

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఇంటింటికి ప్రచారంలో తెలుగు దేశం నాయకులు



**కలువాయి మేజర్ న్యూస్** కలువాయ మేజర్ పంచాయతీ లో ని పడమటి వీధి, అరుంధతి వాడ లలో తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కరపత్రాలను అందజేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటు హక్కును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో చంద్రన్న పాలన వస్తేనే పేద బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, టిడిపి మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వేంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామిరెడ్డి,నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్ రెడ్డి, జగదళ్ నాయుడు, పీర్ల సోమయ్య యాదవ్ యూత్ నాయకులు చల్ల విజయ భాస్కర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మల్లికార్జున నాయుడు, దండు పెంచలయ్య, జనసేన మండల అధ్యక్షుడు మనోహర్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు,మరియు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## నారాయణతోనే నగర అభివృద్ధి

### పొంగూరు రమాదేవి



రానున్న తెలుగుదేశం ప్రభుత్వం లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని నారాయణ సతీమణి రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు నగరం నారాయణ తోనే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని ఆమె చెప్పారు. నెల్లూరు నగరం 48వ డివిజన్ మీరా మొహిద్దిన్ దర్గా కోటమిట్ట పలు ప్రాంతాలలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు ముస్లిం ఇళ్ల వద్దకు వెళ్ళినప్పుడు అస్సలామ్ మలేకుం నారాయణ సార్ కేలియే వి ,పి ,ఆర్ ,సార్ కేలియే దువా కరో అంటూ ముస్లిం భాషలో మాట్లాడి అందర్నీ ఆశ్చర్యపరిచారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ ఈ డివిజన్లో పర్యటిస్తున్నప్పుడు ప్రజలు అనేక సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో పేదల కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్ పెట్టి ఐదు రూపాయలకు చక్కటి భోజనం అందించారని, చంద్రన్న భీమా ద్వారా చనిపోయిన ప్రతి పేద కుటుంబానికి రెండు లక్షల రూపాయలు భీమ అందించారని, ముస్లింలకు దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు గారు చేపట్టారని కానీ నేడు ఈ వైసిపి ఈ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసిందని ప్రజలే తమకు తెలుపుతున్నారని తమ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అలాగే మరెన్నో సంక్షేమ పథకాలు అందించబోతున్నామని , . తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని, నెల్లూరు నగర శానసభ్యులుగా పోటీచేస్తున్న పొంగూరు నారాయణను మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు .

# కోవూరు నియోజకవర్గం

## టిడిపి అధికారంలోకి రావడం ఖాయం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కోవూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కుమార్తె నీలిమారెడ్డి అన్నారు, శనివారం మండలంలోని నగర పంచాయతీ పరిధిలో గల 19వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి సంవత్సరానికి 15000 రూపాయలు అందించడం జరుగుతుంది అని వివరించారు. యువ గళం ద్వారా 5 సంవత్సరాల లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ఉద్యోగాలు కల్పించేంతవరకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందని తెలిపారు. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి 20,000 ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. ఆడబిడ్డ నీది ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరా శ్రీనివాసరెడ్డి, కోవూరు మురళి, జొన్నలగడ్డ శివప్రసాద్,కంచెర్ల మురళి చౌదరి.కె వెంకటేశ్వర్ల నాయుడు,తిరుమలేష్,వెంకటరమణయ్య చౌదరి,బొప్పడి రాజమ్మ,అల్లమన అనీల్,ముకుందం మహీంద్ర,కొండా అశోక్ రెడ్డి,చిరమణ వంశి,ఆంజనేయులు,బొప్పిడి మధు,జనసేనాని మురళి,కాధర్ భాష,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు

**- పెమ్మారెడ్డిపాలెం, సంగాయి పాలెం, పాతవంగళ్లు పంచాయతీ నాయకులు టీడీపీలో చేరిక**

**- పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన ప్రశాంతిరెడ్డి**



**కోవూరు (మేజర్ న్యూస్ )**కోవూరు నియోజకవర్గం ఎన్‌డీఏ అభ్యర్థి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు భారీగా జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి సమక్షంలో పెమ్మారెడ్డిపాలెం, సంగాయపాలెం పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరగా, పాతవంగళ్లు పంచాయతీకి చెందిన నాయకులు, కార్యకర్తలు.. నరేంద్ర సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లేగుంటపాడులోని క్యాంప్ ఆఫీస్‌లో వారికి కండువాలు కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా చెముకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ప్రశాంతిరెడ్డిగారి సమక్షంలో పలువురు నాయకులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

# గాంధీనగర్లో గీతమ్మ ముమ్మర ప్రచారం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-**బుచ్చి నగర పంచాయతీగా తీర్చిదిద్దడంలోనూ అభివృద్ధి పరచడంలోనూ కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికే దక్కు తుందని నలపరెడ్డి గీతమ్మ పేర్కొన్నారు. శనివారం ఆమె నగర పంచాయతీలోని 13వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఆప్యాయంగా పలకరిస్తూ ఇప్పటివరకు నగర పంచాయతీలో చేసిన అభివృద్ధిని వారికి తెలియజేశారు. అనేక చోట్ల ప్రజలు ఆమెకు గుమ్మడికాయలో కొడుతూ హారతులు పడుతూ స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 10 మునిసిపాలిటీ ఇవ్వగా అందులో ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చొరవతో బుచ్చిరెడ్డిపాలాన్ని నగర పంచాయతీగా చేసుకున్నామన్నారు. ఆయన కృషిని ప్రజలందరూ అభినందిస్తున్నారు. గత ఎన్నికల్లో సైతం బుచ్చిరెడ్డిపాలెం లో ఎమ్మెల్యే ప్రసన్నకు మంచి మెజారిటీ వచ్చింది అన్నారు. ఇప్పటివరకు అవసరమైన ప్రతి చోట్ల రోడ్లు డ్రైనేజీ తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. 87 కోట్ల రూపాయలతో సంఘం నుండి భగీరథ ప్రయత్నంల తాగునీరుని బుచ్చిరెడ్డి పాలెం తీసుకువస్తున్నారు అన్నారు. ప్రసన్నను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏ వార్డు కెళ్ళినా ప్రాంతానికి వెళ్లిన ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అభివృద్ధి కావాలంటే తప్పనిసరిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పుడు దాకా జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులు కొనసాగించేందుకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి



ఎంపీ అభ్యర్థి వేణుబాకా విజయసాయిరెడ్డి, కొవ్వూరు అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మోర్ల మురళి, మండల అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జున్రెడ్డి, ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, అడివేటి శ్రీనివాసులు రెడ్డి, కోటంరెడ్డి లలితమ్మ కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,బిట్రగుంట సురేష్ బాబు పేరట్ల రాజకుమార్ లంక శివశంకర్ రమేష్ రెడ్డి యానాది రెడ్డి,తుమ్మాల మల్లికార్జున్ రెడ్డి,గుంటూరు వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్ రెడ్డి తదితరులున్నారు.

# సాయుధ దళాలతో కవాతు నిర్వహించిన స్టేషన్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర



**(సూర్య మేజర్ న్యూస్ ఇందుకూరుపేట మండలం)**ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీసులు ఇందుకూరుపేట మండలంలోని వివిధ ప్రాంతాలలో సాయుధ దళాలతో కవాతు నిర్వహిస్తున్నారు. ఇందుకూరుపేట మండలంలో స్టేషన్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర ఇందుకూరుపేట మండలంలోని వివిధ గ్రామాలలో తో పాటు, వివిధ ప్రాంతాలలో సాయుధ దళాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం స్టేషన్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛంగా ఓటు వేయాలని కోరారు. ఓటర్లకు ఏ భయం కలుగుకుండా ఉండేందుకు పోలీసులు ఉన్నారని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టిడిపిలోకి బూదవాడ సర్పంచ్



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని బూదవాడ సర్పంచ్ శనివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సర్పంచ్ తో పాటు అదే పంచాయతీ మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు కూడా టిడిపిలో చేరారు. అందుకు సంబంధించి రామ నారాయణరెడ్డి వారిని టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఇర్లపాడు నుంచి 50 కుటుంబాలు..**

మర్రిపాడు మండలంలోని ఇర్లపాడు నుంచి 50 కుటుంబాలు ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇర్లపాడు మాజీ ఎంపీటీసీ గుర్రం తిరుపాలు కుమారుడు గుర్రం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి రామ నారాయణరెడ్డి సగర్వంగా పార్టీలోకి ఆహ్వానించారు. దీనిని బట్టి రోజురోజుకీ మర్రిపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని అని చెప్పవచ్చు.

## పదిలో నందవరం విద్యార్థుల ప్రతిభ

**మర్రిపాడు మేజర్ న్యూస్:**మర్రిపాడు మండలం నందవరం ఆదర్శ పాఠశాల విద్యార్థినీలు సత్తాచాటారు. విష్ణుప్రియ ఎంపీసీ 968/1000మండలంలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలు కాగా, ఆశ్రిత ఎంపీసీ 952/1000, మౌబినా 860/1000 ఉత్తీర్ణులయ్యారు.సీఈసి లో మనిచందన 805మార్కులతో, జూనియర్ ఇంటర్లో వెంకటచైతన్య418/470 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో సీనియర్ ఇంటర్ ఫలితాలలో 87%, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 43శాతంతో విజయం సాధించారు.

## పురుషామృగ వాహనం పై సంగమేశ్వర స్వామి



**సంగం (మేజర్ న్యూస్)**సంగం మండల కేంద్రమైన సంఘంలోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సంగమేశ్వర స్వామి పురుషామృగ వాహనంపై కొలువు తీరారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పరిమళ పుష్పాలతో అలంకరించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయకర్తలు బానాసంచా కాలుస్తూ గ్రామం వారి స్వామివారి ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాయా కర్పూరం సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి, అర్చకులు నాగేంద్ర స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పీకే పాడు లో టిడిపి ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు గ్రామంలో శనివారం టిడిపి నాయకుడు వద్దిబోయిన లక్ష్మిరెడ్డి, సర్పంచ్ కత్తి లావణ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల వద్దకు వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆనం రామనారాయణరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆత్మకూరులో జనప్రభంజనంగా "ఆనం" ఎన్నికల ప్రచారం



-జనం జేజేలు .... మహిళల మంగళహారతులు.....

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరులో శనివారం మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి వాడవాడలా ఎన్నికల ప్రచారం నిర్వహించగా జనప్రభంజనంగా సాగింది. టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, కర్యాకర్తలు, అభిమానులు, ప్రజలు వేలాదిగా ఈకార్యక్రమంలో పాల్గొనడంతో సందడేసందడిగా సాగింది. ఆయన ఉదయం నుండి మధ్యాహ్నం వరకు, సాయంత్రం 4గంటలనుండి 9గంటలవరకు స్థానిక సత్రం సెంటరునుండి ప్రధానరహదారిపై వైశ్యాబజారు, టెంకాయతోపుసెంటర్, హనుమాన్‌సెంటర్,మున్సిపల్ బస్టాండువరకు, స్థానిక బిఎస్ఆర్ సెంటర్‌నుండి క్రిష్టియన్‌పేట, తిప్పరోడ్డు, మేదరవీధి, టెక్కె తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా పర్యటించి అందరికీ అభివాం, కరచాలనం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేలాదిమందితో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమం అత్యంత కోలాహలంగా సాగగా ప్రజలనుండి అనూహ్యస్పందన లభించింది. రాష్ట్రంలో దుష్టపాలనను అంతమొదించేలా, విధ్వంసకరపాలనకు చరమగీతం పాడేలా, అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా భావించే, అన్నివర్గాల సంక్షేమంకోసం అనకానేక పథకాలను గతంలో అమలుచేయడంతోపాటు ఈదపా అనేక ప్రజాప్రయోజనకర హామీలిచ్చిన చంద్రబాబునాయుడు పాలన వచ్చేలా అందరూ ఆశీర్వదించాలని, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను అందరూ ఆశీర్వదించి ఆదరించి ఈఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులుగా సైకిల్‌గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని రామనారాయణరెడ్డి ప్రజలను కోరుతూ కరపత్రాలు అందజేస్తూ ఓట్లభ్యర్థించారు. అత్యంత ఉత్సాహంగా ప్రజలు కూడా ఈప్రచారంలో పాల్గొని ఆత్మకూరు అభివృద్ధి ప్రధాత ఆనంకే తమ మద్దతు అంటూచెప్పసాగారు. అడుగడుగునా రామనారాయణరెడ్డికి జనం జేజేలు పలుకగా మహిళలు మంగళహారతులిచ్చి ఆశీర్వదించారు.

ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు,జిల్లా తెలుగుదేశం అధికారప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, తెలుగుదేశం నాయకులు ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, చల్లా రవికుమార్‌రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, తోట సుబ్బారావు, గోరీ షబ్బీర్, జి.నాగభూషణమ్మ, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, వడ్లమూడి వజ్రమ్మ, పెళ్ళూరు సునీత, కోటేశ్వరమ్మ, తోడేటి వెంకటయ్య, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, ఖాజామస్తాన్, కొత్తపల్లి రమేష్, నలిశెట్టి రవికుమార్, నలిశెట్టి శ్రీనివాసులు, చల్లా మోహన్‌రెడ్డి, పలువురు టిడిపి, జనసేన. బిజెపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసిపి నేతలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని నాగేంద్రపురంలో వైసిపి సీనియర్ నాయకుడుగా ఉన్న తుమ్మల కొండారెడ్డి, పట్టణ వైసిపియువజనవిభాగం అధ్యక్షుడు వీరపురెడ్డి సుదర్శన్‌రెడ్డిలు తమ అనుచరులతో శనివారం పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశంలో చేరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో వారు టిడిపి తీర్థం స్వీకరించారు. వారికి రామనారాయణరెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం విజయానికి తాము అత్యంత పట్టుదలగా, శక్తివంచనలేకుండా



పనిచేస్తామని తుమ్మల, వీరపురెడ్డిలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి,పాలేటి శేషారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సడ్డా రవీంద్ర ఆధ్వర్యంలో భారీగా చేరికలు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలో వైసిపి నాయకుడు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలకు చెందిన టిడిపి కార్యకర్తలు పార్టీలోకి చేరారు. రవీంద్రారెడ్డి స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా హాజరై మేకపాటి కి ఘన స్వాగతం పలికారు. ముస్లిం మైనార్టీ, దళితవాడకు చెందిన గతంలో టిడిపికి క్రియాశీలకంగా వ్యవహరించిన రవీంద్రారెడ్డి అనుచరులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మేకపాటి విక్రమ్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. పార్టీ అభివృద్ధికి మండలంలో మెజారిటీ సాధించుకునేందుకు కృషి చేయాలని మేకపాటి రవీంద్రారెడ్డిని కోరారు. వందలాదిమంది తన అనుచర గణం,అభిమానులు సైతం నేటికీ తనతోపాటు ఉన్నారని పార్టీ లో చేరిక కార్యక్రమం ద్వారా రవీంద్రారెడ్డి నిరూపించారు. వైసిపి తీర్థం పుచ్చుకున్నాక రవీంద్రారెడ్డి ఇంకా కూడా పార్టీ కార్యక్రమాలకు రావడం లేదని లోలోన తప్పు చేశానేమో అన్న అంతర్మథనం చెందుతున్నాడు అన్న ఆరోపణలు ఎదురుకుంటున్నారు. అయితే శుక్రవారం తన స్వగృహం వద్ద జరిగిన విజయవంతమైన కార్యక్రమం ద్వారా అలా ఆరోపించే వారికి సమాధానం ఇచ్చినట్లు అయిందని సర్వత్ర భావిస్తున్నారు.

## సంక్షేమాభివృద్ధి ఆకర్షితులై వైఎస్సార్సీపీలో చేరిన 100 కుటుంబాలు

**: పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేకపాటి**



**సంగం (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమాభివృద్ధి పాలనకు ఆకర్షితులై సంగం మండలం పడమటిపాళెంకు చెందిన 100 కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్సీపీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వైస్సార్సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.సంగం మండలం గాంధీజనసంఘం గ్రామంలో ఎన్నికల ప్రచారం అనంతరం ఎమ్మెల్యే మేకపాటి పడమటిపాళెం గ్రామానికి వెళ్లారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని,ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో ఆయన వెంట నడిచేందుకు సిద్దమై పార్టీలో చేరామని,రానున్న ఎన్నికల్లో ఆయన విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని,ప్రజలకు ఏ అవసరమొచ్చినా తాము అండగా ఉంటామని,జగనన్న పాలన వచ్చేలా అందరం కష్టపడి పనిచేద్దామని పేర్కొన్నారు.

## సునీతకు కూటమి సభ్యుల భరోసా



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీతను శనివారం కూటమి యువ నాయకులు అక్క మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. శనివారం చిలకల మర్రిలోని సునీత స్వగృహానికి వెళ్ళిన జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షురాలిగా బాధ్యత గా వ్యవహరించే ప్రతి ఎన్నికల ప్రచారం, కార్యక్రమాల నిర్వహణలో మండల తెలుగు, జనసేన సైనికులు పూర్తిగా సహకారం అందిస్తారని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కె.ఎస్ భరత్, మండల ఉపాధ్యక్షుడు బిల్లు పార్టీ కృష్ణమూర్తి యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కానగల శ్రీనివాస్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుడిపాటి వేణు, బీసీ సెల్ నాయకుడు బాలచంద్ర, ఉదయగిరి రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆత్మకూరులో వైసిపికి మరోషాక్

### టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో వైసిపికి షాక్‌మీదషాక్ తగులుతోంది. శనివారం ఆత్మకూరుపట్టణంలో మున్సిపల్ వైసిపి కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, వైసిపినేత, రమాదేవి భర్త కొప్పోలు చిన్నపురెడ్డిలు వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో వారు తెలుగుదేశం తీర్థం స్వీకరించారు. రామనారాయణరెడ్డి వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ అల్లం పాటి రమాదేవి, ఆత్మకూరుకు చెందిన చిట్టమూరు సుబ్బారెడ్డిలు కూడా ఆనం సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి రామనా రాయణరెడ్డి పార్టీకండువాలు వేసి టిడిపిలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్,పట్టణ టిడిపి నాయకుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరిన 18వవార్డు నాయకులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 18వవార్డుకు చెందిన పలువురు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వారు వైసిపి తీర్థం స్వీకరించారు. నాయకులు గోవిందమ్మ, వినోద్, పెద్దయ్య, దాదాపు 100కుటుంబాల వారు వైసిపిలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనూహ్యంగా దేశంలో మరెక్కడాలేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ప్రయోజనం కల్గించారని, పేదరిక నిర్మూలన, పేదల కళ్ళలో సంతోషం చూడాలన్నదే జగన్మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని , ఆదిశగానే పాలన సాగించారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అందరూ గట్టిగా కృషిచేసి మళ్ళీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రావాలి, మరిన్ని ప్రయోజనాలు పొందాలన్న ఆలోచనతో ఈ ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషిచేయాలని, వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్‌గుర్తుపై అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని, అందరు ఆదరించి, ఆశీర్వదించాలని విక్రమ్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, కొండా వెంకటేశ్వర్లు, రహీమ్, కలామ్, జమ్రు, రిజ్వాన్, ముతీవూర్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## ఉదయగిరి మండలం వెంగళరావు నగర్ లో

### జగనన్న ప్రభుత్వం కి జై కొట్టిన ముస్లిమ్ సోదరులు

### ముస్లిమ్ లకి సంభందించిన 30 కుటుంబాలు మొత్తం తేదేపా నుండి వైసీపీ లో చేరిక.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి మండలం వెంగళరావు నగర్ లో తెదేపా కి బిగ్ షాక్ తగిలింది. ఇన్నిరోజులు తెదేపా లో ఉన్న ముస్లిమ్ కుటుంబాలు మొత్తం శనివారం వెంగళరావు నగర్ లో షేక్ హనీఫ్ నివాసం వద్ద తెదేపా నుండి వైకాపా లో చేరారు. వీరందరి కి ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి సాదరంగా ఆహ్వానిచ్చారు ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ మరిది ని గెలిపించాలని తపన పడుతున్న పురందేశ్వరి ముస్లిమ్ లకి 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం సబబు కాదని తెలిపారు. సోదరులకు జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు ఇమామ్ మౌస్లకు గౌరవ వేతనం అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే అన్నారు పార్టీ లో యస్ కె . ఖాదర్ బాష, హనీఫ్, ఉమర్, ఖాజా హుస్సేన్, అహ్మద్ బాష తదితరులు కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమం లో మూలె వినయ్ కుమార్ రెడ్డి, కన్వీనర్ సిఎం. ఓబుల్ రెడ్డి, %గ్రుజ% మోడి రామాంజనేయులు సర్పంచ్ ఎం తిరుపతి , అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు కాకర్ల అబ్దుల్లా ఖాదర్బాషా సీతారామ పురం మండలం నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పి సీ అల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరులోని బంగ్లా సెంటర్ నందు కూల్ డ్రింక్ షాప్ పై వింజమూరు ఎస్సై సిహెచ్ కోటిరెడ్డి తన బృందంతో దాడి చేయగా అక్రమంగా నిల్వచేసిన 20 మద్యం బాటిల్ ని స్వాధీనం చేసుకున్నారు కూల్ డ్రింక్ షాప్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలను తోచ తప్పకుండా పాటించాలని తెలిపారు కూల్ డ్రింక్ షాపుల్లో హెూటలలో ఇతర ప్రాంతాలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు బెల్టు షాపుల నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామని ఆయన తెలిపారు

## తేదేపా నుండి వై సీ పి లోకి చేరికలు



**వరికుంటపాడు మేజర్ న్యూస్** వరికుంటపాడు మండలం గణేశ్వర పురం పంచాయతీ కి చెందిన తేదేపా నాయకులు బోనముక్కల వెంకటేశ్వర్లు రెడ్డి, మేడగం కోటిరెడ్డి, విష్ణు వర్దన రెడ్డి, మానం శివ మరియు మాజీ సర్పంచ్ కుమారుడు కంచుపాటి బెంజిమెన్ లు బాదం వెంకటనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి నివాసం లో పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు రానున్న రోజుల్లో తగిన ప్రాధన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, సిద్దయ్య,సర్పంచ్ వడ్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**జలదంకి, మేజర్ న్యూస్ :-**రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కావలి రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు, వైఎస్ఆర్సిపి నాయకుడు ఈతముక్కలబాలమురళి రెడ్డి రైస్ మిల్లులో, ప్రజలు కార్యకర్తలతో, ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, పూలమాలలు వేసి శాల్వలతో సత్కరించారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా జగన్మోహన్ రెడ్డి పాలన అందించారన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ఇళ్ల వద్దకే చేరాయి అన్నారు. టిడిపి, జనసేన, కూటమి పేరుతో ప్రజలను మోసగించేందుకు మళ్లీ వస్తున్నారన్నారు. వారు చెప్పే హామీలన్నీ బూటకపు, అబద్ధాల హామీలను ప్రజలు గ్రహించాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గం నెల్లూరు ఎంపీ స్థానాలకు టిడిపి ఎన్నారై లను బరిలో దించిందని వారు ఎన్నికల తర్వాత పత్తా లేకుండా పోతారన్నారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న తనను ఎమ్మెల్యే గా, ఎంపీగా విజయ్ సాయి రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, సొసైటీ చైర్మన్ కెతిరెడ్డి రవీంద్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, జమ్మలపాలెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి,కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు,గుర్రం జగ్గయ్య నాయుడు, వైసిపి నాయకులుమహదేవయ్య,బాబుల్ రెడ్డి, గుమ్మలంపాటి కళ్యాణ్ యాదవ్, రామచంద్రారెడ్డి, కాజా రహమతుల్లా,రామిరెడ్డి, వట్టికాళ్ళ బాలయ్య,వైసీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి కరపత్రాల పంపిణీ.

**దుత్తలూరు మేజర్ న్యూస్.**దుత్తలూరు మండలం నాయుడుపల్లి మరియు మందలపల్లి గ్రామాలలో శనివారం ఉదయగిరి నియోజకవర్గం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేయనున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారి ని, ఎంపీగా పోటీ చేయుచున్న విజయసాయి రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ దుత్తలూరు మండలం పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఆద్వర్యం లో నాయకులు మరియు వందలాది మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తొ కలిసి కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంతృప్తిగా ఉండాలన్న జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలన్నా వైయస్సార్



కాంగ్రెస్ పార్టీని జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేను ఎంపీను గెలిపించుకోవాలని ఆయనకు ప్రజలను కోరారు

# కాకర్ల హైదరాబాద్ ఆత్మీయ సమావేశానికి అపూర్వ స్పందన

### అన్ని తానై ముందుకు నడిపించిన మాదాల రామచంద్ర

**సీతారాంపురం మేజర్ న్యూస్** హైదరాబాద్ మహానగరంలో బి.యన్ రెడ్డి నగర్ లో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వలసవాసులు నుంచి అపూర్వ స్పందన లభించింది.అశేష జనవాహిని మధ్య యువత మరియుఆడపడుచులు బి.యన్.రెడ్డి నగర్ వనస్థలిపురం ఎల్బీనగర్ దిల్ సుఖ్ నగర్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి ఉదయగిరి నియోజకవర్గ 8 మండలాల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఈ సమావేశానికి హాజరై కాకర్ల సురేష్ గారికి మేమున్నాము మీకు అని ధైర్యాన్ని నింపారు.మా అందరి ఓటు సైకిల్ గుర్తు వేసి మిమ్మల్ని గెలిపించుకుంటాము అని కాకర్ల సురేష్ కు ఘంటాపదంగా తెలిపారు. . కాకర్ల సురేష్ గారిని పూలమాలతో శాలువాతో సత్కరించుకున్నారు. ఆదరించండి అండగా ఉంటాను నేనేంటో నిరూపించుకుంటానని కాకర్ల తెలిపారు. సమయం దగ్గర పడుతున్న తరుణంలో నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన వలస వాసులందరూ తమ గ్రామాలకు చేరుకొని తెలుగుదేశం గెలుపుకు కృషి చేయాలి అన్నారు. గొట్టి గుండాల పాలెం సర్పంచ్ కోవి మాల్యాద్రి ఆధ్వర్యంలో 60 కుటుంబాలు టిడిపిలో చేరికకొండాపురం మండలం గొట్టి గుండాల పాలెం గ్రామ సర్పంచ్ కోవి మాల్యాద్రి తోపాటు 60 కుటుంబాలు వైసీపీ ను వదిలి టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా వింజమూరు మండలం రావిపాడు మాజీ సర్పంచ్ మోతుక్కూరు హనుమంతరావు కొండపల్లి సురేష్ దంతులూరి శ్రీనివాసులు పవన్ కుమార్ మోతుక్కూరు రామాంజనేయులు మోతుక్కూరు హరీష్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.తెలుగుదేశం పార్టీలో చేరిన వారు. గొట్టిగుండాల పాలెం సర్పంచ్ కోవి మాల్యాద్రి కోవి కొండల్ రావు కోవి లక్ష్మి కోవి



మహేష్ కోవి లావణ్య కోవి మహేశ్వరి వింజం చెన్నయ్య వింజం పద్మ వింజం మురళి ఓరుగంటి దొరస్వామి నాయుడుఓరుగంటి స్రవంతి ఓరుగంటి బాబు రావ్ ఓరుగంటి లలిత చల్లా శ్రీనివాసులు చల్లా మస్తానమ్మ చల్లా వికెలేష్ నాయుడుమలాది రాములుమలాది తులసమ్మవింజం రాములువింజం శ్రీదేవి వింజం రామ కృష్ణ మలాదిశ్రీనివాసులు మలాది లావణ్య బండారు మాల్యాద్రి బండారు చెన్నమ్మ వింజం కొండపనాయుడువింజం జ్ఞానంబికా వింజం బాల కృష్ణవింజం వెంకట గాంధీ వింజం బ్రహ్మ నాయుడువింజం భవాని వింజం బ్రహ్మ నాయుడు వింజం మహేశ్వరి మలాది మాలకొండరాయుడు మలాది భాగ్యమ్మ మలాది వెంకటేశ్వర్ రావ్ మలాది సరస్వతి మలాది రమేష్ మలాది కేశవమలాదివెంకటరత్నంమలాది లక్ష్మి మలాది రవి మలాది స్వర్ణ కోవి శుభరాయుడు కోవికొండపనాయుడుకోవి వెంకటరత్నం కోవి దివ్య కోవి వెంకటేశ్వర్లు కోవి శుభరాత్నమ్మ కోవి హరికృష్ణ కోవి రాములు కోవి రమాదేవి కోవి గోపి కృష్ణచల్లాసుబ్బారావు చల్లా అనసూయ చల్లా రత్నం చల్లా శిరీష తదితరులు ఉన్నారు.పై కార్యక్రమంలో, కొండాపురం మండల కన్వీనర్ మారెళ్ళపల్లి ఓంకారం వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కొండాపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేశ్వరరావు మారెళ్ళపల్లి రామయ్య ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## 400 హామీల కంటే అమలుపరిచే నాలుగు హామీలే చాలు మేకపాటి

**ఉదయగిరి మేజర్ న్యూస్.** చంద్రబాబు నాయుడు లా 6 హామీలు ఇచ్చి దగా బడికే కన్నా అమలుపరిచే నాలుగు హామీలే పేదల భవిష్యత్తును మారుస్తాయని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని గండిపాలెం వెంగళరావు నగర్ గుడినర్వ పంచాయతీల్లో విజయ్ బావ యాత్ర సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనను గ్రామస్థాయికి తీసుకువచ్చిన నేత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు గ్రామ గ్రామాన ప్రజలు రాజగోపాల్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు ఈ



కార్యక్రమంలో జడ్పిటిసి మోడీ రామాంజనేయులు కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి మాజీ జడ్పిటిసి గురువారెడ్డి మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య వినయ్ కుమార్ రెడ్డి భాస్కర్ రెడ్డి రాపల్లి తిరుపతి భాష కాకర్ల అబ్దుల్లా ఖాజా మొయిద్దీన్ ముంద్రు తిరుపతి సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కోళ్లదిన్నె వైసీపీ నుండి భారీగా చేరికలు.



### కుటుంబాలకు కుటుంబాలు టీడీపీ లో చేరిక

### ఇక వార్ వన్ సైడ్ అంటున్న తమ్ముళ్లు

**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం ఏనుగులబావి పంచాయితీ కోళ్లదిన్నె గ్రామంలోని వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 30 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ను వీడి టీడీపీ పార్టీ లో చేరారు. కోళ్లదిన్నె గ్రామ వైసీపీ ఉప సర్పంచ్ పందిపట్ల సుబ్బరాయుడు, బాబ్జి, కర్ర మల్లికార్జున, ధన్యాసి కోటయ్య, కొండయ్య, ధన్యాసి మల్లికార్జున, పందిపట్ల మాలకొండయ్య, సుధీర్, పెద్ద సుబ్బరాయుడు, తిరుపతి, కన్నయ్య, శ్రీను, మస్తాన్, లేళ్లపల్లి వంశీ, కొండయ్య, వై.శశి కుమార్, కర్ర నవీన్, బొడ్డు మాలకొండయ్య, పి.గణేష్, తదితరులు భారీగా టీడీపీ లో చేరారు. వీరికి కావలి అసెంబ్లీ టిడిపి – బిజెపి – జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు టీడీపీ లో చేరడంతో ఇక వార్ వన్ సైడ్ అంటూ తెలుగు తమ్ముళ్లు సంబర పడుతున్నారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై రావడం జరిగిందన్నారు. అభివృద్ధి కి ఆమడ దూరంలో గ్రామాలు ఉన్నాయని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం



మన భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా|| బి ఆర్ అంబేద్కర్ గారి134 వ జయంతి ని నేడు ఉదయం 7.30 గ||ల కు గౌతమబుద్ధ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్వతంత్ర పార్క్ , నెల్లూరు లో జరప కొనుచున్నాము. మన వాకార్స్ సభ్యులందరూ ఈ కార్యక్రమము లో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

# తూమాటి ఆధ్వర్యంలో చేజర్ల గ్రామంలో ప్రచారం.

**చేజర్ల మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీలో శనివారం రాత్రి వైయస్సార్సీపి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు గ్రామంలోని హరిజనవాడ (తిమ్మాయపాలెం) లో ఇంటింటికి



తిరిగి జగనన్న అందించిన సంక్షేమ పథకాలు విక్రమ్ అన్న చేసిన అభివృద్ధిని వివరిస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, గ్రామ నాయకులు మొలతాటి కళ్యాణ్, గువ్వల బాలయ్య, కుదారి బాల చెన్నయ్య పాల్గొన్నారు

# అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకారం అందించండి



### - 31వ డివిజన్ టైలర్స్ కాలనీలో ఆదాల హిమబిందు ఎన్నికల ప్రచారం

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధికి మాత్రమే చోటు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఆయన కుమార్తె ఆదాల హిమబిందు ప్రజలను కోరారు. నెల్లూరు గ్రామీణ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయగల విజన్ కలిగిన నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అనిలి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె శనివారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 31వ కార్పొరేషన్ డివిజన్ టైలర్స్ కాలనీలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా ఆ డివిజన్ ఇన్చార్జ్ చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల అద్దిరెడ్డి, టీవీఎస్ కమల్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికలా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ సీనియర్ వైస్సార్సీపీ నాయకులు చెన్నారెడ్డి హరిచంద్ర రెడ్డి, జనార్దన్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, చిరంజీవి, ఓబుల రమాదేవి, అక్కి చంద్రారెడ్డి, నాయబ్ రసూల్, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు నందూరి హరిత రెడ్డి, ముంగమూరు భార్గవి రెడ్డి, విజయరామిరెడ్డి, నాగరాజు, ఖాదర్ మస్తాన్, వెండిపల్లి కామాక్షమ్మ, షేక్ సంధాని, ఖాజా, సతీష్, చంద్ర, సీనమ్మ, శేఖర్ రెడ్డి, మురళీనాయుడు, నూర్జహాన్, ఓబుల్ రెడ్డి, రఫీ, ఉదయ్ తదితరులతోపాటు నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

### చుంచులూరులో వైసీపీ ప్రచారం



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని చుంచులూరులో శుక్రవారం రాత్రి వైసీపీ ప్రచారం ముమ్మరంగా చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి వైసిపి నాయకులు ఓటర్లను కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఆత్మకూరు అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి సేవలను గుర్తుపెట్టుకుని వైసీపీని ఆదరించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు జేసిఎస్ మండల కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి ఇందూరు విష్ణువర్ధన్ రెడ్డి షేక్ మౌలాలి గ%ంగినేని రవీంద్ర బాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజ్జాపురంలో ఎంపీ ఆదాల విస్తృత ప్రచారం

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు అడుగడుగునా మంగళహారతులు, ఘన స్వాగతం

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి పనిచేసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే ఆదాల ప్రభాకర్ రెడ్డి కావాలో...? వివాదాలు, అరాచకాలు సృష్టించి పచ్చని గ్రామాల్లో చిచ్చుపెట్టే వారు కావాలో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలనినెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం సాయంత్రం సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా రూరల్ మండలం సజ్జాపురంలో ఎన్నికల ప్రచార వాహనం ద్వారా ఎన్నికల రోడ్ షో ను చేపట్టారు. ఇంటింటా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి సజ్జాపురం గ్రామ ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు అపూర్వ ఘన స్వాగతం అందించారు. ఈ కార్యక్రమంలో సజ్జాపురం గ్రామ సర్పంచ్ అప్పకూటి నారాయణ, వైస్ సర్పంచ్ సూరేపల్లి కొండయ్య, ఏఎంసీ డైరెక్టర్ తాటిపర్తి వెంకటేష్ సీనియర్ నాయకులు నెల్లూరు సీతయ్య,చీకుర్తి గోపాల్ ,గుంజి రాఘవులు, పాశం దయాకర్. యరగల సుధార్జున్, యరగల పెంచలయ్య. నువ్వూరు రమణయ్య,, అప్పకూటి శ్రీరాములు, కన్నులూరు తిరపతయ్య, భీమవరపు మల్లయ్య, యరగల రవీంద్ర, యరగల రాజా, వాంకిలి భాస్కర్, పాశం పెంచలయ్య,అప్పకూటి కిష్టయ్య, నువ్వూరు రాదయ్య, గుంజి శ్రీకాంత్, గురునాధం ఏడుకొండలు, పాస్టర్ పెంచలయ్య, అల్లూరు పోలయ్య, పాదర్తి శీనయ్య, నెల్లూరు చిన్నా, నెల్లూరు దయాకర్, పంబాకుల ప్రసాద్,గుంజి సిసింద్రీ, అప్పకూటి చంద్రమౌళి, తదితరుల తోపాటు నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్



నాయకులు మల్రెడ్డి కోటారెడ్డి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి, బద్దెపూడి రవీంద్ర, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, పార్టీ నాయకులు ముడియాల రామిరెడ్డి, పాతపాటి ప్రభాకర్ ,వల్లభనేని రమణమ్మ, లంక రామశివారెడ్డి, ఏయంసీ వైస్ చైర్మన్ ఒట్టురు సుధాకర్ యాదవ్, అల్లాడి వినోద్ రెడ్డి, సీహెచ్ సూరిబాబు, సజ్జాపురం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఆరికట్లను కలిసిన జనసేన



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్ నాయుడుని జనసేన నాయకులు నాగరాజు తన నివాసానికి వెళ్లి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆరికట్లకు శాలువా కప్పి సన్మానించారు. వీరితోపాటుగా మాజీ ఎంపీపీ కటారి రామణయ్య కూడా కలిసి శాలువా కప్పు సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు నాగరాజు మాట్లాడుతూ మండలంలో టిడిపి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్లపాడు మాజీ సర్పంచ్ గుర్రం పెంచలయ్య జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## ఇంటర్ ఫలితాల్లో బోల్తాపడిన పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి

### ఇంటర్ ఫస్ట్ ఇయర్ 61 మందిగానూ 9 మందే పాస్

**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**తాజాగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలే నిదర్శనం. పొదలకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో బోల్తాపడింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు 61 మంది విద్యార్థులకు గాను కేవలం 9 మంది విద్యార్థులే ఉత్తీర్ణులయ్యారు. 15% మాత్రమే ఉత్తీర్ణత శాతం ఉంది .అలాగే ద్వితీయ సంవత్సరంలోనూ 56 మంది విద్యార్థులకు గాను 28 మంది పాసయ్యారు. మౌలిక వసతులు అన్ని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటువంటి ఘోరమైన పాస్ పర్సంటేజ్ ను చూసి పట్టణ ప్రజలు వాపోయారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసినట్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకూ పాఠ్య పుస్తకాలు అందించేవారు. సంక్షేమ ప్రభుత్వమని గొప్పలు చెప్పు కొంటున్న జగన్ ప్రభుత్వం విద్యార్థులకు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని అటకెక్కించింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాలల విద్యార్థులకూ మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించి అమలు చేయగా, వైసీపీ తన అయిదేళ్ల పాలనలో ఆ విధానానికి మంగళం పాడేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల స్థాయిని పెంచుతాం, మండలానికో జూనియర్ కళాశాలతోపాటు ప్రత్యేకంగా బాలికల



జూనియర్ కళాశాలలను ఏర్పాటుచేస్తాం' అని సీఎం జగన్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేసింది. అవి కేవలం మాటలకే పరిమితమైందని ఇంటర్ ఫలితాలు తేల్చిచెబుతున్నాయి. మొత్తంగా ఇంటర్ ఫలితాలు ప్రభుత్వ పనితీరును వెక్కిరిస్తున్నాయి.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కాకతీయ విజయభేరి..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**ఇంటర్మీడియట్ ఫలితాల్లో పొదలకూరులోని కాకతీయ జూనియర్ కాలేజ్ విజయబేరి మోగించింది. ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాల్లో ఆ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్ నందు

బి భావన 960/1000, బైపీసీ గ్రూప్ నందుబి.సునంద928/1000, సీఈసీ గ్రూప్ నందు జి. ప్రశాంతి 877/1000 మండల ప్రథమ స్థానాలను పొందాలని కళాశాలయాజమాన్యం తెలిపారు.. ఇంటర్ ఫలితాలతో పాటు ఎంసెట్ నందు కూడా మా కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి మరియు కరస్పాండ్ శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు..

## నాలుగవ రోజు ప్రచారంలో పాల్గొన్న మంత్రి కుమార్తె కాకాని పూజిత



**ముత్తుకూరు ఏప్రిల్ 13( మేజర్ న్యూస్ )**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజిత నాలుగవ రోజు శనివారం ముత్తుకూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. నాలుగవ రోజు ప్రచారంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మసీదు వీధి జండా వీధి ఇందిరమ్మ కాలనీ కొత్త హరిజనవాడ కోనేటి మెట్ట పరిసర ప్రాంతాలలో కాకాని పూజిత ఇంటింటికి వెళ్లి ఆదరాభిమానాలు చాటుతూ ప్రచారం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో తన తండ్రి అయినటువంటి మంత్రి కాకాని చేసిన అభివృద్ధి చూసి ఓటర్లను ఓట్లు వేయమని కోరారు. ఈ ప్రచారంలో ఎంపీపీ సుగుణ, పొలం రాజు గుంట హారిక రెడ్డి, ఎంపీటీసీ నవీద్ భాషా, పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా కృషి చేద్దాం-రాజన్నను ఎమ్మెల్యేగా గెలిపిద్దాం



**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసే నియోజకవర్గం ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలిపించుకుందామని వైసిపి ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోలేరు శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని పంచాయతీలలో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి ఉదయగిరి కోటపై వైసీపీ జెండా ఎగరేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు అందుకు మన మధ్య ఉన్న చిన్న చిన్న విభేదాలను విడనాడి మనస్పర్ధలను తొలగించుకుని అందరూ కలిసి పోవాలని ఆయన పిలుపునిచ్చారు ఎలాంటి విభేదాలకు తావిచ్చిన మనం నష్టపోతామని కనుక అందరం కలిసి శ్రమించాల్సిన అవసరం ఉందని ఇతవు పలికారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులు రెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సర్పంచి ఎన్ సుజనా సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూరం వినోద్ రెడ్డి గణపవరం రమేష్ రెడ్డి ఆనంగి రమణయ్య ఆనంది రాజేష్ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## రెండవ విడత ఎన్నికల శిక్షణ తరగతులు



రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,

**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**ఎన్నికల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని , వివిధ అంశాలపై విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / కమిషనర్ వికాస్ మర్మత్, ఐ,ఏ,యస్., సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, సెక్టర్ అధికారులకు స్థానిక డి.కె. మహిళా కళాశాలలో రెండవ విడత ఎన్నికల శిక్షణలో బాగంగా శనివారం శిక్షణా తరగతులను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్.ఓ. మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఈరోజు , సోమవారము రోజుల్లో శిక్షణ తరగతులను నిర్వహించి పి.ఓ, ఏ.పి.ఓ. ల విధి విధానాల గురంచి క్షుణ్ణంగా వివరిస్థామని శిక్షణలో అన్ని అంశాలపట్ల ఉత్తమ తర్ఫీదును ఇచ్చి, సందేహాలకు తావులేకుండా వివరించాలని మాస్టర్ ట్రైనర్స్ కు సూచించారు.

శిక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో మెటీరీయల్ పరిశీలించుకోవడం, మెటీరీయల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం, మార్క్ పోల్ విధానం, ఈ.వి.ఎమ్ ల సీలింగ్ విధానం, ప్రతికూల పరిస్థితుల్లో ఈ.వి.ఎమ్ ల రీ ప్లేస్ మెంట్, వి.వి ప్యాట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు, హౌస్ ఆఫ్ పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

అనంతరం శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు ఎన్నికల అధికారులకు నమూనా పరీక్షను నిర్వహించారు.

ఈ శిక్షణలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, టి.పి. ఆర్.ఓ. ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం పునః నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం.

**నెల్లూరు కల్చరల్ న్యూస్ :**నెల్లూరు నగరంలోని నవాబు పేటలో గల శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం పునః నిర్మాణ శంఖుస్థాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో, దాతల సహాయ సహకారాలతో ఈ యొక్క పునః నిర్మాణం కట్టడం జరుగుతుందన్నారు, అమ్మవారి గర్భగుడి పూర్తిగా రాతి కట్టుబడి, కృష్ణశిల తో( ఉన్నతమైన రాయి ) కట్టుబడి జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరవేగంగా ఈ యొక్క పునః నిర్మాణ కార్యక్రమం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి అమ్మవారి దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, ఆలయ నిర్మాణం వేగవంతంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు చుండూరు సుదర్శన్, ఉపాధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి రాజగోపాల్, కార్యదర్శి పైడా హేమంత్ కుమార్, సహాయ కార్యదర్శులు కర్నాటి నిరంజన్ కుమార్, రవ్వ వెంకట రమేష్ బాబు, జలుదు బాల సుబ్రహ్మణ్యం, పత్తి గిరిధర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు, వంశపారంపర్య సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచర్ల కిషోర్నాథ్ పత్తి గిరిధర్ మంజులూరు శ్రీనివాసులు చుండూరు సుదర్శన్, గుర్రం వెంకటేశ్వరరావు, వెలంచర్ల రాజగోపాల్ కర్నాటి నిరంజన్ కుమార్, పైడా హేమంత్ కుమార్ రవ్వ వెంకట రమేష్ బాబు, బాల మురళీకృష్ణ పత్తి గిరిధర్ పాల్గొన్నారు



# మే 13..వైసీపీకి చివరి డేట్...

కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలన అఖండ మెజారిటీతో గెలిపించాలని నారాయణ ప్రజలకి విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల స్పందన అనూహ్యంగా ఉందని, 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన డెవలప్ మెంటేనని తెలిపారు. ఈ డివిజన్‌లో అధిక శాతం నిరుపేదలు జీవిస్తున్నారన్నారు. ప్రచారంలో పలువురు సార్...మేము అప్పుడు డబ్బులు కట్టాము...మాకు ఇప్పటి వరకు ఇల్లు రాలేదని నా దృష్టికి తీసుకువచ్చారు. గత ఐదేళ్లుగా నిరుపేదలకు ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు మారినా...ప్రజలు మాత్రం ఇబ్బంది పడకూడదని చెప్పారు. ఎప్పుడైతే ప్రజలు ఇబ్బంది లేకుండా చేస్తారో...దానినే ప్రజాపరిపాలన అంటారని తెలియజేశారు. నాయకుడు అనే వాడు ప్రజల్ని పార్టీ పరంగా చూడకూడదన్నారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఏ వార్డ్ కి వీధి కావాలో ఆ వీధికి వేశానని...నేను అప్పుడు మా కార్యకర్త...మీ కార్యకర్త అన్న వ్యత్యాసాలు చూడలేదన్నారు. ప్రజా సమస్యలు తీర్చడమే నాయకుడి లక్షణమని వైసీపీ నాయకులకు ఆయన చురకలంటించారు. నెల్లూరు నగరమంతా 54 డివిజన్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎండ్ టూ ఎండ్ రోడ్లు, సంగం నుంచి డ్రింకింగ్ పైపులైన్ వేయమని చెప్పానన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ప్రజా సమస్యలపై కంటే...పార్టీ సమస్యలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారన్నారు. మా పార్టీయే ఉండాలి...మా నాయకులు, కార్యకర్తలు ఉండాలి...వాళ్లు కాకుండా వేరే పార్టీ వాళ్లు ఉంటే...వారి ఆస్తులు ధ్వంసం చేసేవాళ్లని మండిపడ్డారు. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలందరూ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పడిపోయిందన్నారు. ఎప్పుడైతే ప్రభుత్వానికి ఆదాయం రాదో...డెవలప్ మెంట్, సంక్షేమం రెండూ ఆగిపోతాయన్నారు. అది చేయలేక ప్రజల మీద భారం మోపి...ట్యాక్స్ లు వేశారని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలపై చెత్త పన్నులు వేశారని...కరెంటు చార్జీలు పెంచేశారన్నారు. టీడీపీ హయాంలో ఒక్క సారిగా కూడా మున్సిపల్ ట్యాక్స్ లు పెంచలేదని గుర్తు చేశారు. నేను మున్సిపల్ శాఖామంత్రి పని చేశానని...114 మున్సిపాలిటీలు నా ఆధీనంలో ఉండేవన్నారు. ప్రతీ సంవత్సరం మున్సిపాలిటీలు పెరుగుతుంటాయని...బిల్డింగ్‌లు పెరుగుతుంటాయని...కొత్తగా లేఅవుట్లు వస్తుంటాయని...వాటి వల్ల... ప్రభుత్వానికి ఆటోమెటిక్ గా ఇన్‌కమ్ వస్తూ ఉంటుందన్నారు. కేవలం రాష్ట్రంలో డెవలప్ మెంట్ లేకపోవడంవల్లే...రూ. 13 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. ఈ ప్రభుత్వం ఎప్పుడు ఎవరొచ్చి ఏం చేస్తారో తెలియక...వ్యాపారాస్తులు అయితే...బిక్కు బిక్కు మంటూ భయపడుతూ వ్యాపారాలు చేస్తున్నారన్నారు. వ్యాపారాస్తులు ప్రశాంతమైన వాతావరణం వ్యాపారాలు చేసుకుంటే...ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరుగుతుందన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని...అందుకే ఈ రాష్ట్రం నుంచి వైసీపీని తరిమి కొట్టేందుకు నిర్ణయించుకున్నారని ఎద్దేవా చేశారు. నన్ను ఎవరూ అభివృద్ధి చేయమని అడగలేదని...నెల్లూరు గడ్డపై పుట్టి పెరిగానన్న మమకారంతో...ఏదో ఒకటి చేయాలని రూ. 5,260 కోట్లు తీసుకువచ్చి నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణ ప్రజల్ని కోరారు.

# గ్రామాభివృద్ధి శూన్యం.....

చూపుతానని ఆమె తెలిపారు. రెడ్డిపాలెం లో భూగర్భ జలాలు ఫ్లోరైడ్ తో నిండి ఉన్నాయని ఈ సమస్యని అధిగమించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తాను గెలిచిన వెంటనే ఈ గ్రామంలోని ప్రతి ఇంటికి సిద్ధమైన నీటిని కొళాయిల కనెక్షన్ ద్వారా అందిస్తాన ని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ద్వారా గ్రామాల్లోని రైతులను ఇబ్బందులు గురిచేసిందన్నారు. ఒక రైతు 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉంటే ఆన్లైన్లో ఒక్క ఎకరం రెండు ఎకరాలు ఇలా తక్కువగా చూపిస్తుందని ఎక్కడ విడ్డూరమని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలుగు దేశ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. గ్రామంలోని 45 ఎకరాల తిప్పను వైసీపీ నేతలు ఆక్రమించారని ఆరోపించారు. గ్రామంలోని వీధుల్లో సిసి రోడ్లు గాని, డ్రైనేజీలు గాని ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలు లకు రేషన్ కార్డులు తొలగించి వారికి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని ఆ సమస్యను అధికమిస్తామని అన్నారు. యువకులు భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని ఆలోచించి నిరుద్యోగ సమస్య పోవాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేదాకా యువకులు కృషి చేయాలి అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా వాలంటీర్లకు 10000 ఇస్తామన్నారు. వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తామని తెలిపారు. పెన్షన్ 4000 మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, దివ్యాంగుల పెన్షన్ 6000, రాష్ట్రంలో మహిళలు అందరికీ 1500 మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, మీ ఆడపడుచు గా మీ ముందుకు వచ్చానని కోవూరు నియోజకవర్గ నుంచి నన్ను తప్పకుండా ఆశీర్వదించాలని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని గ్రామాన్ని పట్టణంగా మార్చడానికి నా సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, సురా శ్రీనివాసులు రెడ్డి ,పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, మురళి, రాఘవరెడ్డి, ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, పుట్ట ధనలక్ష్మి, వినయ్ నారాయణ, రామిశెట్టి మోహన్, కాసా శ్రీనివాసులు, బడుగు శ్రీనివాసులు, గుప్తా శ్రీనివాసులు, గుబ్బ సురేష్, బాలకృష్ణ, కాలేశా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల సమస్యలను పరిష్కరిస్తా

తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తన లక్ష్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి మాత్రమేనని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల స్పష్టం చేశారు. మే నెల 13వ తేదీ జరగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం రూరల్ మండలంలోని గొల్లకందుకూరు గ్రామంలో నెల్లూరు రూరల్ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం సాయంత్రం నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం సూపర్ డూపర్ హిట్ అయింది. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గొల్లకందుకూరు గ్రామమంతా తరలివచ్చింది. అడుగడుగునా గొల్లకందుకూరు గ్రామస్తులు వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన రోడ్ షో స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి తనను నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని గెలిపించాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బెల్లంకొండ దొరసానమ్మ, ఎంపీటీసీ సభ్యులు గునపాటి సుధాకర్ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు పెంచల నారాయణ, బాబురావు, మహేష్, నెల్లూరు నగరమేరు పొట్లూరు స్రవంతి జయవర్ధన్, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్రెడ్డి కోటారెడ్డి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గంలో పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చెరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి హంసకుమార్ రెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి, బద్దెపూడి రవీంద్ర, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, పార్టీ నాయకులు ముడియాల రామిరెడ్డి, వల్లభనేని రమణమ్మ, లంక రామశివారెడ్డి, ఏయంసీ వైస్ చైర్మన్ ఒట్టురు సుధాకర్ యాదవ్, అల్లాడి వినోద్ రెడ్డి, సీహెచ్ సూరిబాబు గొల్ల కందుకూరు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ మీద కోపాన్ని...నిరుపేదల మీద చూపించవద్దు

ఖచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్‌కెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ చిన్న చిన్న సమస్యలను నా దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. అందరూ డ్రింకింగ్ వాటర్ కావాలని అడుగుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు నిరుపేదల కోసం టిడ్కో గృహాలు నిర్మించామని...వాటిని పూర్తి చేసి లాటరీ తీశామన్నారు. కానీ ఈ ప్రభుత్వం వాటిని ఇవ్వకపోవడం దారుణమన్నారు. భారతదేశంలోనే ఎక్కడా కట్టని విధంగా హై టెక్నాలజీతో ప్రతీ కుటుంబం ఆనందంగా ఉండాలన్న ఉద్దేశంతో నిర్మించామన్నారు. అదే విధంగా ప్రతీ పేదవాడికి సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతో... రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షలు ఇళ్లు, ఒక్క నెల్లూరు నగరంలోనే రూ. 2,265 కోట్లతో 43 వేల గృహాలను నిర్మించామని తెలిపారు. కానీ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా కట్టిన ఇళ్లను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. అలాగే నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా చేయాలని రూ. 550 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ తీసుకువచ్చామన్నారు. దాదాపు 90 శాతం పూర్తయిందన్నారు. ఈ ప్రభుత్వం మిగిలిన పది శాతం పూర్తి చేసి దోమలు లేని నగరంగా ఉండేదన్నారు. నగర ప్రజలందరికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని రూ. 550 కోట్లతో సంగం బ్యారేజీ నుంచి డ్రింకింగ్ ప్రాజెక్టు తీసుకువచ్చామని...అది కూడా దాదాపు 80 శాతం పూర్తయిపోయిందని...కేవలం ఇంట్లోకి కనెక్షన్ ఇవ్వాలన్నారు. దానిని కూడా ఈ ప్రభుత్వం పక్కన పెట్టేసిందన్నారు. మా తెలుగుదేశం పార్టీ మీద కోపం ఉండవచ్చు కానీ... ప్రజల మీద ఉండకూడదన్నారు. మేము ఫేజ్ 1 చేశామని...ఇంకా ఫేజ్2, ఫేజ్ 3 చేయాల్సి ఉందని...దానిని కూడా వదిలేశారన్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ప్రజా సమస్యలపై కంటే...పార్టీ సమస్యలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారన్నారు. వైసీపీ నాయకులు దెబ్బకి రియల్ ఎస్టేట్ వ్యాపారాలందరూ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు. . ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణ ప్రజల్ని కోరారు. మేమిద్దరం అధికారంలో ఉంటే...కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి... భారతదేశంలోనే నెల్లూరుని నెం. 1 మోడల్ సిటీగా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.

## మాదరాజు గూడూరు గ్రామం పసుపుమయం.

- కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి అపూర్వస్వాగతం
- దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపండి.

.. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మాదరాజు గూడూరు గ్రామంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామస్తులతో మాదరాజు గూడూరు పసుపుమయమైందిఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇష్టారీతిన కరెంటు ఛార్జీలు, నిత్యావసర ధరలు పెంచిఆ సామాన్య, మధ్యతరగతి ప్రజలను పీల్చి పిప్పి చేసిందన్నారు. ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ కు 1000 రూపాయలు కలిపి జులై నెలలో మొత్తం 7000 రూపాయలు పెన్షన్ ను చంద్రబాబు నాయుడు అందిస్తారని ప్రకటించారుమే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు